కమల్ అమృత్ వాణి -289



పరిశ్రమస్య మూల్యం తు న సద్యఃఫలదాయకమ్।
బీజవత్ సంచితం కర్మ కాలే ఫలతి నిశ్చితమ్॥
తాత్పర్యం మనం చేసే ప్రతి ప్రయత్నం వెంటనే ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు.
కానీ ఫలితం ఆలస్యమైందని కృషిని తక్కువగా అంచనా వేయకూడదు.నేలలో నాటిన విత్తనం మొలకెత్తడానికి సమయం పడుతుంది,అలాగే మన శ్రమకు కూడా తగిన సమయం అవసరమవుతుంది.ప్రతిరోజూ చేసే చిన్నప్రయత్నాలు కాలక్రమంలో గొప్ప విజయాలకు పునాదులవుతాయి.కనిపించని ఎదుగుదల కూడా మనలో నిశ్శబ్దంగా జరుగుతుంటుంది. అందుకే ఫలితం కోసం తొందరపడకుండా నిరంతర కృషితో మన లక్ష్యం వైపు సాగాలి.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ప్రపంచానికి మార్గదర్శకులు శ్రీకృష్ణదేవరాయలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17

ఆర్థిక, సాంఘిక ,సాంస్కృతిక, భాష, వివిధ కళల పోషణకు రక్షణకు ప్రపంచంలోఎంతో మంది నాయకులకు, పాలకులకు మార్గదర్శకులు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలని వక్తలు పేర్కొన్నారు. పులివెందుల లోని శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎన్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త రామిశెట్టి శివశంకర్ ,పులివెందుల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయరామిరెడ్డి, ఉపాధ్యాయ నేత అంగడి నాగేంద్ర ,ఆర్యవైశ్య సంఘ నాయకులు మేడం దినేష్ కుమార్ గుప్తా, పారిశ్రామికవేత్త వత్తి నాగరాజు, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు రాయల్, శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని చెప్పి ఎంతోమంది కవులను తన ఆస్థానంలో పోషించిన మహాకవి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. అంతేకాక నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా సుమారు 500 సంవత్సరాల క్రితమే తన రాజ్యంలో చెరువులు, బావులు తవ్వించడంతో పాటు వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. రాయల పాలనలో ముత్యాలు, రత్నాలు రాశులుగా పోసి వ్యాపారులు అమ్మేవారని, ప్రజలు ఎంతో సుభిక్షంగా జీవించే



వారన్నారు. ప్రపంచంలోనే విజయనగర సామ్రాజ్యం ఒక గొప్ప సామ్రాజ్యంగా కీర్తింపబడిన ఘనత కూడా ఆయనదేనన్నారు. నేటి పాలకులు, వివిధ రంగాలలోని వారు శ్రీకృష్ణదేవరాలను ఎంతో ఆదర్శవంతంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. .పండ్లు ,బ్రెడ్లు పంపిణీ. శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా శ్రీ వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో అందరికీ పండ్లు, బ్రెడ్లు స్వతంత్ర శాస్త్రవేత్త రామిశెట్టి శివశంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయరామిరెడ్డి, ఉపాధ్యాయ నేత అంగడి నాగేంద్ర ,ఆర్యవైశ్య సంఘం నాయకులు మేడం దినేష్ కుమార్ గుప్తలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు తొలిషాకు సురేష్ ,ఆలమూరు రమేష్ పలువురు పాల్గొన్నారు. .పూలం గళ్ళ వద్ద



శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూజలు.లి పులివెందుల పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న పూలంగళ్ళ సర్కిల్ వద్ద ఉన్నటువంటి శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. అనంతరం వారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ చైర్మన్ రంగనాయకులు రాయల్, గంగిరెడ్డి, నాగరాజు ,సురేష్, రమేష తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమించి గుంపులుగా తిరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు

-ఎస్సై రేనాటి శివనాగిరెడ్డిలి

తొండూరు కదిలించే వార్త అక్టోబర్ 17:



పులివెందులలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని తొండూరు ఎస్సై రేనాటి శివనాగిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో తొండూరు మండలానికి చెందిన ప్రజలు పులివెందులకు వచ్చి ఐదుగురికి మించి గుంపులుగా గుమికూడి ఉండరాదని సూచించారు. నిబంధనలు అతిక్రమించి గుంపులుగా తిరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

చిత్తూరు జిల్లావెదురు కుప్పం మండలం జక్కదన మహాభారతం నందు దేవీ నవరాత్రులు ఉత్సవములు అంగరంగ వైభవంగా జరుగుచున్న

రూరల్ కదిలించే వార్త 17 అక్టోబర్





ఎదురు కుప్పం మండలం జక్కదన మహా భారతం గుడి దగ్గర దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు ద్రౌపతి అమ్మవారికి అత్యంత వైభవంగా ముని రెడ్డి గారి ఊరు మరియు బొట్టులోలవల్లి తదితరు గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యం తీర్థప్రసాదాలు అందించారు

రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

-పాల్గొన్న చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని పూతలపట్టు శాసన సభ్యులు మురళి మోహన్

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 17 అక్టోబర్





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారిని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా, డాలర్స్ దివాకర్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి ఎమ్మెల్యేలు పులివర్తి నాని మురళి మోహన్ శాలువా కప్పి,ఆత్మీయ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు, నియోజకవర్గాల్లో పార్టీ సమన్వయం,ప్రాంతీయ అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు.

పులివెందులలో 144 సెక్షన్ అమలు

-లింగాల ప్రజలకు ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి కీలక హెచ్చరికలు

లింగాల, కదిలించే వార్త అక్టోబర్ 17:



పులివెందులలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు లింగాల పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అక్కడ 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం లింగాల మండలానికి చెందిన ప్రజలు ఎవరూ పులివెందులకు వచ్చి ఐదుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు శాఖ పనిచేస్తోందని, నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా గుంపులుగా తిరిగితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్సై జగదీశ్వర్ రెడ్డి కోరారు.

సర్వాంగసుందరంగా అన్నపూర్ణాదేవి, అలంకారంలో వాసవి మాత,

-7 వ రోజు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

-భక్తిపారవశ్యంలో అమ్మవారికి మొక్కులు చెల్లింపు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పులివెందుల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో 7 వ రోజు శనివారం శ్రీ వాసవీ అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం, అమ్మవారి శాలలో 7 వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభయ దారులచే గణపతి ఆవాహిత హోమాలు, ధన్వంతరి హోమం, మీనాక్షి హోమం తదితర విశేష పూజలు కొనసాగాయి. మూలవిరాట్ అమ్మవారితో పాటు ఉత్సవమూర్తి అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో సర్వాంగసుందరంగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకారాలు నిర్వహిస్తుండటంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ అమ్మవారి కృపాకటాక్షాలు పొందుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి నామస్మరణలు, పూజా కార్యక్రమాలతో పులివెందుల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో ఎరువులు విక్రయాలు

కదిలించే వార్త:- రణస్థలం అక్టోబర్ - 17,

ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల కొనుగోలుపై శిక్షణ కార్యక్రమం రణస్థలం డివిజన్ లో నిర్వహించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులను ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎంపిక చేసుకొని, క్యూర్ కోడ్ సహాయంతో డీలర్‌ను ఎంచుకుని కొనుగోలు చేసేందుకు వీలుగా రణస్థలం డివిజన్ స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు కావాల్సిన ఎరువులను ఎంపిక చేసుకుని, క్యూర్ కోడ్ ద్వారా తమకు అనుకూలమైన ఎరువుల డీలర్‌ను ఎంచుకొని ఎరువులు కొనుగోలు చేయవచ్చు. ఈ విధానం ద్వారా ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పెరగడంతో పాటు, రైతులకు కొనుగోలు ప్రక్రియ సులభతరం అవుతుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎ డి ఎ వి. శ్రీనివాసరావు శిక్షణ అందించగా, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసరావు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ వినియోగ విధానం, క్యూర్ కోడ్ ద్వారా డీలర్ ఎంపిక, ఎరువుల కొనుగోలు ప్రక్రియపై వివరించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం డివిజన్ పరిధిలోని రణస్థలం, లావేరు,+.సిగడం, పొందూరు వ్యవసాయ అధికారులు (ఎం ఏ ఒ లు), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఒ), లు రైతు సేవా కేంద్రాల (ఆర్ అస్ కె) సిబ్బంది మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, ఆర్ ఎస్ కె సిబ్బంది మరియు ఎరువుల డీలర్లు ఈ యాప్ వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకుని, రైతులకు ఈ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ విధానం ద్వారా ఎరువుల విక్రయాలను సమర్థవంతంగా



నిర్వహించి, రైతులకు సులభమైన కొనుగోలు సేవలు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

ప్రతిపక్షంలో ఉన్నా అధికారం ఉన్నట్లు విర్రవీగితే సహించేది లేదు

-వైసీపీకి ఇంకా అధికార మత్తు దిగలేదు.. ప్రతిపక్షంలో ఉన్నా రౌడీయిజం చేస్తామంటే సహించేది లేదు

తిరుపతి కదిలించే వార్త 17 అక్టోబర్

తిరుపతి ప్రెస్ క్లబ్ లో తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని,మురళీ మోహన్ హెచ్చరిక ప్రజలు తిరస్కరించి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వైసీపీ నాయకులు ఇంకా అధికార మదం తోనే వ్యవహరిస్తున్నారని తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూగత సార్వత్రిక ఎన్నికల సమయంలో వుంగనూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు పాల్పడిన అరాచకాలు, భయోత్పాతాలే నిన్నటి వుంగనూరు ఘటనకు మూలకారణమని నేతలు స్పష్టం చేశారు ఓటమి భయంతో ఎన్నికల వేళ హింసాత్మక రాజకీయాలు చేసిన వైసీపీ నాయకులు, నేటికీ అదే అరాచక వైఖరిని కొనసాగించాలని చూడటం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చి అధికారం నుంచి దించినప్పటికీ, ఎల్లకాలం తామే అధికారంలో ఉన్నామనే భ్రమల్లో వైసీపీ నేతలు బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారం పోయినా అరాచక బుద్ధి పోలేదని, సమాజంలో అలజడులు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతిపక్ష హోదాలో ఉంటూ కూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ దాడులు, దౌర్జన్యాలకు తెగబడటం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పులివర్తి నాని గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొలువుదీరిన తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం పూర్తిగా నిష్పక్షపాత ప్రభుత్వమని నేతలు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యబద్ధ పాలన కొనసాగుతుందని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే



లేదని స్పష్టం చేశారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో ఇలాంటి దౌర్జన్యాలు, హింసాత్మక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, వైసీపీ నాయకులు తక్షణమే తమ పద్ధతి మార్చుకోవాలని గట్టిగా హెచ్చరించారు. ప్రజా శాంతికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, దోషులను చట్టపరంగా శిక్షిస్తుందని తేల్చిచెప్పారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:

-ఎస్సై ఘన మద్దిలేటి

-పులివెందులలో 144 సెక్షన్ అమలు


సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 17

సింహాద్రిపురం పులివెందులలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించలేదని ఎస్సై ఘన మద్దిలేటి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పటిష్ఠ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ పులివెందులలో అమల్లో ఉన్నాయని శనివారం ఆయన వెల్లడించారు. అమల్లో ఉన్న నిబంధనలకు అనుగుణంగా సింహాద్రిపురం మండలానికి చెందిన ప్రజలు ఎవరు పులివెందులలో ఐదుగురికి మించి గుంపులుగా గుమికూడారాదని ఆయన స్పష్టం చేశారు .ప్రజలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే ఐదుగురికి మించి గుమిగూడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. చట్ట నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, వివిధ సంస్థల నాయకులు తమ కార్యక్రమాలను నిర్వహించే ముందు పోలీసు అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, ధర్నాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పోలీసు శాఖ విధించిన ఆంక్షలను ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించే వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం, సాధారణ జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణాన్ని కాపాడటం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, యువత, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిసినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం



అందించాలని సూచించారు. చట్ట నిబంధనలను గౌరవిస్తూ ప్రజలందరూ సంయమనం పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

పులివెందులలో కాల్పులు



-పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఆరు రౌండ్లు కాల్పులు


-వైసీపీ నేతలు, కార్యకర్తలపై టియర్ గ్యాస్ ప్రయోగం

-వైసీపీ నేతల వాహనాలు ధ్వంసం చేసిన పోలీసులు

-ఎంపీ అవినాష్ రెడ్డి సహా నేతలను అడ్డుకున్న పోలీసులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 16

పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా పోలీసుల కాల్పుల సంఘటన కలకలం రేపగా, పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకే కాల్పులు చోటుచేసుకున్నాయని అనంతరం టీయర్ గ్యాస్ ప్రయోగం జరగగా ఎంపీ అవినాష్ రెడ్డి మరియు ఇతర నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్థానిక ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైన వేల కడప జిల్లాలోని పులివెందులలో శనివారం ఉద్ధ్వవిత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. నామినేషన్ల దాఖలు ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాలలో వైసిపి మరియు పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం సలతగా పరిస్థితి అదుపు తప్పడంతో ఆందోళనకారులను చదరగొట్టేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరపాల్సి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల



నామినేషన్ల కోసం పులివెందులలో పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకునే సందర్భంలో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు అయితే అప్పటికే మున్సిపల్ కార్యాలయంలో ఉన్న టిడిపి నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం ప్రారంభమై వైకాపా నేతల అసహనానికి లోనై పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒకసారిగా ముందుకు దూసుకు వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితులు ఒకసారిగా అదుపుతప్పి తోపులాట సంఘటనలు చోటు చేసుకున్నాయి. పరిస్థితి చేయి దాటిపోతునడంతో వైకాపా వర్గాలను చెదరగొట్టి శాంతి పద్ధతులను పునరుదించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి రాగా, ఈ సంఘటనలో పలువురికి గాయాలు అయ్యాయని స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఉద్రిక్తతలకు కారణమని పేర్కొంటున్నారు. అనంతరం పులివెందులలో భారీగా పోలీసులు మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు. అయితే ప్రస్తుత

పరిస్థితులపై జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మండిపడుతూ నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ అభ్యర్థులపై లాఠీచార్జి జరగడం దారుణమని, టిడిపి గుండాల చేతుల్లో కర్రలు, రాడ్లు, వేట కొడవళ్ళు, పెట్రోలు ఉన్నాయని, టిడిపి గుండాలను వదిలేసి తమపై లాఠీ చార్జ్ చేయడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనమని, ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ ముద్దు నిద్ర వేడి పరిస్థితులను గ్రహించాలని, ఇది పిరికిపంద ప్రభుత్వ చర్య అని నామినేషన్ కోసం పోలీసులు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు రమ్మన్నారని అయితే అక్కడికి వచ్చాక ఇవాళ వద్దు రేపు రమ్మని చెప్పడం సరికాదని, పోలీసులే తమపై దాడులు చేస్తున్నారని, కాల్పులు జరుపుతున్నారని పోలీసుల ఫైరింగ్ లో కార్యకర్తలకు గాయాలయ్యాయని, ఒక కార్యకర్త కాలులోకి దూసుకెల్లడం జరిగిందని మరో కార్యకర్త చెవికి తీవ్ర గాయమైనదని, పారదర్శకంగా ఎన్నికలు జరిపే దమ్ము కూటమి ప్రభుత్వానికి లేదని, పోలీసులను అడ్డం పెట్టుకొని కూటమినేతలు కుట్రలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు

ప్రజాస్వామ్య వ్యవస్థలో నామినేషన్ ప్రక్రియను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య

-అధికారపక్ష నేతల మోచేతి నీళ్లు తాగుతున్న పోలీసు బలగాలు

-వైకాపా కార్యకర్తల మనోధైర్యానికి శిరస్సు వంచి వందనాలు

-పోలీసుల తీరుపై ఎంపీ వైఎన్ అవినాష్ రెడ్డి మండిపాటు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17



అధికారపక్ష నేతల మోచేతి నీళ్లు తాగుతూ పోలీసులు పబ్బం గడుపుకుంటున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో నామినేషన్ ప్రక్రియను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని, ఇంతటి వివత్తర పరిస్థితులు ఎదురైనప్పటికీ వైకాపా శ్రేణులు చూపిన మనోధైర్యానికి శిరస్సు వంచి అభినందనలు తెలుపుతున్నానని జిల్లా ఎంపీ వైఎన్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికలవేళ నామినేషన్ ప్రక్రియ సందర్భంగా ఏర్పడినటువంటి ఉద్రిక్తత పరిస్థితులు, టియర్ గ్యాస్ ప్రయోగం మరియు గాల్లోకి కాల్పుల వంటి సంఘటనలపై జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మండిపడుతూ సాధారణంగా అధికార పక్షానికి వంతపడే పోలీస్ వ్యవస్థను చూశాను కానీ మరీ దుర్మార్గంగా అధికార పక్ష నేతల మోచేతి నీళ్లు తాగే పోలీసు వ్యవస్థను నేడు చూస్తున్నానని, 1:30 నిమిషాలకు వైకాపాశ్రేణుల నామినేషన్లకు అనుమతి ఇస్తామన్న పోలీసులు అధికార పక్ష నేతల ఆలోచనలను అమలు చేస్తూ వైకాపా నేతలను నామినేషన్ ప్రక్రియకు అనుమతించకపోగా అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదని, రెండు గంటలపాటు ఉద్రిక్తత పరిస్థితులలో భాగంగా ఏకే 47 కాల్పులు, టీయర్ గ్యాస్ ప్రయోగం వంటి కారణంగా కార్యకర్తలకు గాయాలయాని, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్ బొటనవేలు తెగిపోవడం జరిగిందని, మరొక కార్యకర్త కాలు లోకి బుల్లెట్ తెచ్చుకుని వెళ్లడం జరిగిందని అయినప్పటికీ పోలీసుల బల ప్రయోగాలు కొనసాగాయని, మూడు గంటల లోపు రావలసిన జిల్లా ఎస్పీ 3 30 నిమిషాలకు వచ్చి ఆదివారం నాడు నామినేషన్లకు అనుమతి ఇస్తామనడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు మొత్తం మీద వైకాపాశ్రేణులు చూపిన ధైర్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి పరిస్థితులకు తావు లేదని వీటన్నింటినీ ఎన్నికల కమిషన్ పరిగణలోనికి తీసుకొని పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేయాలని లేని పక్షంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు వైయస్ మనోహర్ రెడ్డి, దువ్వంత్ రెడ్డి పులివెందుల పట్టణ కన్వీనర్ హోల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ మున్సివల్ చైర్మన్ వర(ప్రసాద్, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 17

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు దగ్గర చేస్తా

-పులివెందుల లో మున్సిపాలిటీలో టి డి పి జెండా ఎగురవేస్తాం

-తెదేపా మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పులివెందుల మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం తథ్యమని, పులివెందుల పురపాలక తెదేపా మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సమరంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయం వద్ద నుండి టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి మరియు సహచర కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ర్యాలీగా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం వరకు తరలివచ్చారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా తూగుట్ల గీత కుమారి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలోని ప్రజల అవసరాలకు అనుగుణంగా సిమెంట్ రోడ్లు, అండర్(గ్రౌండ్ డ్రైనేజీలు, వీధి దీపాల వంటి ప్రాథమిక మౌలిక వసతుల మెరుగుదలకు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, పులివెందుల మున్సిపాలిటీ రాష్ట్రంలోని ఒక మోడల్ టౌన్ గా తీర్చి దిద్దుతామని, స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండదండలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని గడిచిన దశాబ్దాలుగా వైయస్ కుటుంబ సభ్యుల పాలనలో అస్తవ్యస్తమైన విధానాలతో పులివెందుల అభివృద్ధి ఆశించిన మేర సాగలేదని, కూటమి ప్రభుత్వానికి ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి మరియు సంక్షేమాలను ప్రజలకు దగ్గర చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా తనకి అవకాశం కల్పించినటువంటి తెదేపా నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మరియు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 144 సెక్షన్ పులివెందులలో అమలు

-కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి పోలీసుల నోటీసులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17



కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డికి పులివెందుల అర్బన్ పోలీసులు నోటీసులు జారీ చేశారు.పులివెందుల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉందని, ఎలాంటి ర్యాలీలు,ధర్నాలు, నిరసన కార్యక్రమాలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు.?ఈ మేరకు అర్బన్ సీఐ పురుషోత్తం రాజు స్వయంగా ఎంపీ అవినాష్ రెడ్డికి నోటీసులు అందజేశారు.నిబంధనలను ఉల్లంఘించి సభలు, సమావేశాలు లేదా ర్యాలీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నోటీసులో పేర్కొన్నారు.పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

నామినేషన్లు వెయ్యనీయకుండా పోలీసులే అడ్డుకోవడం రాజకీయ చరిత్రలో ప్రథమం

-పులివెందులలో నడిబజారు లో ప్రజాస్వామ్యం ఖూనీ..

-పోలీసులు వర్సెస్ వైసీపీ...

-నామినేషన్లు అడ్డుకున్నది పోలీసులే.

-వైయస్ మనోహర్ రెడ్డి తో చర్చించిన అనంతరం రెడ్యం.

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17



రాష్ట్ర చరిత్రలో పులివెందులలో జరిగిన సంఘటనతో ప్రజాస్వామ్యం నడిబజారులు కూనీ అయ్యిందని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర ఆవేదన ఆందోళన వెళ్ళబుచ్చారు. పులివెందులలో జరిగిన సంఘటనపై పులివెందులలో వైయస్సార్ సిపి అగ్రనేత వైయస్. మనోహర్ రెడ్డితో వారి స్వగృహం లో శనివారం సాయంత్రం చర్చించి, జరిగిన సంఘటనపై రెడ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో టి.డి.పికి వైసీపీకి పోరాటం కానే కాదని పోలీసులకు వైసీపీకి మధ్య జరిగిన పోరాటమన్నారు.వైసిపి వారు నామినేషన్ వేసేందుకు టైం కేటాయించి... ఆ టైముకు నామినేషన్లు వెయ్యకుండా పోలీసులే అడ్డుకున్నారు. ఇలాంటి దుర్ఘటన రాజకీయ చరిత్రలో ప్రధమన్నారు. నిజంగా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బాధ్యులైన పోలీసులను పూర్తిగా తొలగించాలన్నారు. రేపే రాష్ట్రంలో నామినేషన్లకు చివరి రోజు అయినందువలన పారా మిలిటరీ బందోబస్తు మధ్య నామినేషన్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి చికెన్ షాపు,బైకుల దహనం



-వైఎస్సార్ పార్టీ సానుభూతిపరులను పరామర్శించిన ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 17:





పులివెందుల పట్టణంలో అర్ధరాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడటం తీవ్ర కలకలం రేపింది.అర్ధరాత్రి ప్రాంతంలో దుండగులు పెట్రోల్ పోసి ఓ షాపుతో పాటు అక్కడే పార్క్ చేసిన బైకులను దగ్ధం చేశారు.ఈ ఘటనపై కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు.?బాధితుల వివరాలను వెల్లడిస్తూ దగ్ధమైన షాపు,బైకులు సుమన్-సునీత దంపతులకు చెందినవని,వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి మద్దతుదారులు కావడంతోనే కక్షగట్టి ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆయన తెలిపారు.తెలుగుదేశం పార్టీకి చెందిన అక్కలగారిపల్లె విజయ్ కుమార్ రెడ్డి, షమీర్ అనే వ్యక్తులు వచ్చి పెట్రోల్ పోసి నిప్పంటించారని, ఈ మొత్తం వ్యవహారం సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయిందని ఎంపీ ఆరోపించారు.ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడం కోసమే వైఎస్సార్సీపీ కార్యకర్తలు,అభిమానులను భయభ్రాంతులకు గురిచేయడానికి ఇలాంటి పిరికిపంద చర్యలకు తెగబడుతున్నారని మండిపడ్డారు.గతంలో పుంగనూరు,రాయచోటిలో జరిగిన సంఘటనలతో పాటు,ఎంపీ మిథున్ రెడ్డిపై జరిగిన దాడిని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ అధికార పార్టీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ దుశ్చర్యపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని,నిందితులపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల సంఘం మరియు పోలీస్ యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టాలని ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు.

ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీలో నాన్ టీచింగ్ సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

-సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై అవగాహన

వేంపల్లె అక్టోబర్ 17 (కదిలించే వార్త):



ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీలో నాన్ టీచింగ్ సిబ్బందికి నిర్వహించిన నాలుగు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీ, స్కిల్ ఏపీ--ఏపీఎస్ఎస్‌డీసీ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 14 నుంచి 17వ తేదీ వరకు క్యాంపస్‌లోని కంప్యూటర్ సెంటర్‌లో ఈ శిక్షణ నిర్వహించారు.'నేర్చుకోండి--సాధన చేయండి--ఎదగండి' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బందికి కంప్యూటర్ పరిజ్ఞానం, సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించారు. సురక్షిత డిజిటల్ లావాదేవీలు నిర్వహించే విధానం, సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ అందించారు.శిక్షకులు ఎం. నరసింహులు, ఎన్. దివాకర్ వివిధ అంశాలపై ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. కంప్యూటర్ వినియోగంలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్, పరిపాలనా అధికారి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను సిబ్బంది తమ రోజువారీ విధుల్లో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తమకు ఎంతగానో ఉపయోగపడిందని, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు సైబర్ భద్రతపై అవగాహన కలిగిందని పాల్గొన్న సిబ్బంది అభిప్రాయపడ్డారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 17



వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య సూచించారు. శనివారం సింహాద్రిపురం మండలం, బిదనంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా క్లినిక్‌లోని ఆరోగ్య కార్యకర్త రిజిస్టర్లను, వనితీరును తనిఖీ చేశారు.

-సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ...

రక్తపూతల సేకరణ: మలేరియా, ఇతర జ్వరం లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరి నుంచి రక్తపూతలు సేకరించి ల్యాబ్ కు పంపాలన్నారు. ఫీవర్ ఁ లార్వా సర్వే: ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉందని, కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు క్రమం తప్పకుండా గ్రామంలో ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వేలు నిర్వహించాలని తెలిపారు. ఉన్నతాధికారులకు సమాచారం: ఎక్కడైనా జ్వరాలు ఎక్కువగా నమోదు కావడం లేదా అనుమానాస్పద కేసులు వెలుగుచూస్తే, ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక ఆరోగ్య కార్యకర్త రమాదేవికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సిద్ధయ్య తెలియజేశారు

వేంపల్లెలో మీనాక్షి దేవిగా.. పార్వతీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

-శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

-అంధ గాయకుల ఆర్కెస్ట్రా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ

వేంపల్లె అక్టోబరు 17 (కదిలించే వార్త):





వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం సాయంత్రం వాసవి మాత శ్రీ మీనాక్షి దేవిగా, రాత్రి శ్రీ పార్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి స్నపన తిరుమంజనం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ వాసవి కల్యాణ మండపం ఆవరణలో హైదరాబాద్‌కు చెందిన జ్ఞాననేత్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంధ గాయకుల ఆర్కెస్ట్రా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీనివాస్ ఈటీవీ ఫేమ్‌తో అనుబంధమున్న ఈ కళాకారుల సంగీత ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. తమ ప్రతిభతో సమాజానికి స్ఫూర్తినిచ్చిన అంధ గాయకులను ప్రేక్షకులు అభినందించారు.ఈ సందర్భంగా కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వల్లంకొండు వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారికి దుశ్శాలువలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల పసుపుమయం చేస్తాం


-కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ప్రజలు మమ్మల్ని గెలిపించేందుకు సిద్ధం

-పులివెందుల మార్పు కూటమి ప్రభుత్వముతోనే సాధ్యం

-రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి గెలిపించండి

-చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17



పులివెందులలో బీటెక్ రవి నాయకత్వంలో టిడిపి జెండా ఎగరవేస్తామని, పులివెందుల అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, టిడిపిచైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి అన్నారు. శనివారం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఆమె నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ చైర్మన్ అభ్యర్థిగా మొట్టమొదటిసారిగా పులివెందులలో టిడిపి పార్టీ తరఫున గెలవబోతున్నామని ఆమె అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో 40 వార్డులలో టిడిపి జెండా ఎగరవే పోతున్నామని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ప్రజలు మమ్మల్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 40 సంవత్సరాలుగా వైఎస్ కుటుంబకులు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. ఉన్నవి వగలగొట్టి కట్టడానికే సగం డబ్బు వృధా చేశారన్నారు. మేము అధికారంలోకి వస్తానే పులివెందుల అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. ప్రజలు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. జరగబోయే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని గెలిపిస్తున్నారని ఆమె విక్టరీ గుర్తును చూపించారు. ఈ కార్యక్రమంలో మా రెడ్డి లతా రెడ్డి, వక్స్ బోర్డ్ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, కొరియర్ ప్రసాద్, టిడిపి మహిళా కౌన్సిలర్ అభ్యర్థులు టిడిపి శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సువర్ణ నామినేషన్‌కు వేంపల్లె నుంచి టీడీపీ శ్రేణుల భారీ తరలింపు

-దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 వాహనాల్లో కడపకు పయనం

వేంపల్లె అక్టోబరు 17 (కదిలించే వార్త):

కడప మేయర్ అభ్యర్థిగా టీడీపీ తరఫున సువర్ణ శనివారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో వేంపల్లె నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కడపకు తరలివెళ్లారు. టీడీపీ నేత దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), మైనార్టీ నేత బాబా గౌస్ (మొండోడ్) ఆధ్వర్యంలో సుమారు 50 వాహనాల్లో పార్టీ శ్రేణులు కడపకు బయలుదేరాయి.మేయర్ అభ్యర్థి సువర్ణ నామినేషన్ కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు వేంపల్లె నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లడంతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కడపకు పయనమైనట్లు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.వేంపల్లె నుంచి 50 వాహనాల్లో టీడీపీ శ్రేణులు తరలివెళ్లడం స్థానికంగా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గంగాధర్, భాష, దిల్ షాక్, మహేశ్వరరెడ్డి, రాహుల్, తక్కెల షరీఫ్, మహమ్మద్ ఆలీ (సెట్) తదితరులు పాల్గొన్నారు.

ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు దగ్గర చేస్తా

-పులివెందుల లో మున్సిపాలిటీలో టి డి పి జెండా ఎగురవేస్తాం

-తెదేపా మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పులివెందుల మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం తధ్యమని, పులివెందుల పురపాలక తెదేపా మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి తూగుట్ల

-గీత కుమారి ధీమా వ్యక్తం చేశారు.

శనివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సమరంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయం వద్ద నుండి టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి మరియు సహచర కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ర్యాలీగా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం వరకు తరలివచ్చారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా తూగుట్ల గీత కుమారి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలోని ప్రజల అవసరాలకు అనుగుణంగా సిమెంట్ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, వీధి దీపాల వంటి ప్రాథమిక మౌలిక వసతుల మెరుగుదలకు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, పులివెందుల మున్సిపాలిటీ రాష్ట్రంలోని ఒక మోడల్ టౌన్ గా తీర్చి దిద్దుతామని, స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండదండలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని గడిచిన దశాబ్దాలుగా వైయస్ కుటుంబ సభ్యుల పాలనలో అస్తవ్యస్తమైన విధానాలతో పులివెందుల అభివృద్ధి ఆశించిన మేర సాగలేదని, కూటమి ప్రభుత్వానికి ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి మరియు సంక్షేమాలను ప్రజలకు దగ్గర చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా తనకి అవకాశం కల్పించినటువంటి తెదేపా నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మరియు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో నామినేషన్లు

-కూటమి అభ్యర్థులు నామినేషన్లు

-జీర్ణించుకోలేక వైసిపి పోలీసులపై దాడులు

-పులివెందులలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తాం అంటే కుదరదు .

-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవిల



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17

పులివెందులలో కూటమి అభ్యర్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో నామినేషన్లు వేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నాడు ఎంపీ అవినాష్ రెడ్డి నిన్నటి రోజు మీ ఫ్యామిలీ నుంచి వై ఎస్ ప్రమిలమ్మ తో సహా మీ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. శనివారం, మా కూటమి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుంటే సహించలేక పోతున్నారు.. ఎన్నికల నిబంధనలు అతిక్రమించి 144 సెక్షన్ అమలులో ఉన్న కూడా ఎంపీ అవినాష్ రెడ్డి ఇష్టానుసారంగా, రౌడీలు, గంజాయి, త్రాగుబోతు వారిని గుంపు చేసుకొని ఇష్టానుసారంగా రోడ్ల మీదకు వచ్చి పోలీసులు మీద దాడులు చేస్తుంటే చూస్తు ఉంటారా మీరు పోలీసులు మీద దాడులు చేశారు కాబట్టే పోలీసులు కాల్పులు జరిపినారు.. మేము ఏదైనా చెప్పే చేస్తాం మిలాగా పిరికిపందల మాదిరి చేయము .మా నాయకులు వాహనాల మీద దాడులు చేసిన వైసీపీ వారి మీద పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న పులివెందుల మున్సిపాలిటి కి సంబంధం లేని వారి మీద పోలీసులు చర్యలు తీసుకోవాలని పోలీసులుకు విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

శనగ విత్తనాల పంపిణీలో చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

-ఎకరాకు రెండు ప్యాకెట్లు ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి: వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్‌రెడ్డి



వేంపల్లె అక్టోబరు 17(కదిలించే వార్త):

రబీ సీజన్‌లో ప్రధాన పంటగా సాగు చేసే శనగ విత్తనాల పంపిణీలో కూటమి ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం ప్రాంతాల్లో అధిక సంఖ్యలో రైతులు శనగ పంటపై ఆధారపడి సాగు చేస్తున్నారని తెలిపారు. కడప జిల్లాకు 50 వేల క్వింటాళ్ల శనగ విత్తనాలు కేటాయించగా, ఇప్పటివరకు కేవలం 20 వేల క్వింటాళ్లు మాత్రమే పంపిణీ చేశారని ఆయన పేర్కొన్నారు. పంపిణీ చేసిన విత్తనాలు కూడా నాణ్యతగా లేవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలోనూ అరకొరగా విత్తనాలు పంపిణీ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎకరాకు రెండు ప్యాకెట్ల శనగ విత్తనాలు పంపిణీ చేసేవారని, ప్రస్తుతం ఎకరాకు ఒక ప్యాకెట్ మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని పేర్కొన్నారు. దీంతో విత్తనాల కోసం రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అవసరమైన మేరకు సబ్సిడీపై శనగ విత్తనాలు అందించారని మస్తాన్‌రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రైతులకు విత్తనాల కొరత ఏర్పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇటీవల బుధ, గురువారాల్లో వర్షాలు కురవడంతో రైతులు శనగ పంట సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, రెండు మూడు రోజుల్లోగా ఎకరాకు రెండు ప్యాకెట్ల చొప్పున శనగ విత్తనాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ముత్తుకూరు మస్తాన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

వేంపల్లె అక్టోబరు 17(కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని పాపాగ్ని నదీతీరాన ఎద్దుల కొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర (శ్రీ వెంకటేశ్వర) స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణల మధ్య స్వామివారి దర్శనాలు ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ముఖ్య అర్చకులు శ్రీ హరి ప్రవీణ్ స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా కడప జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ నందర్భంగా భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన గజ్జల మధుసూదన్ రెడ్డి, ఆయన ధర్మపత్ని సౌభాగ్యమ్మ, కుమార్తెలు దామిని, ధరణి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం దాతలకు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించారు. దేవస్థానంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు ఆసక్తి కలిగిన దాతలు దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. స్వామివారి సన్నిధిలో అన్నప్రసాద వితరణ చేసే దాతలకు వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై కోదండ రామునిగా శ్రీ మలయప్పస్వామి



-భక్తజనుల హరినామ సంకీర్తనలు, కోలాటాల నడుమ వైభవంగా వాహనసేవ

తిరుమల కదిలించే వార్త 17 అక్టోబర్



తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు హనుమంత వాహనంపై కోదండ రాముని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుస్సు, బాణం ధరించి, తన పరమభక్తుడైన హనుమంతునిపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. వాహనం ముందు భక్తబృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

-హనుమంత వాహనం -- భగవద్భక్తికి ప్రతీక

భగవద్భక్తులలో అగ్రగణ్యుడైన హనుమంతుడు శ్రీరామునిపై అచంచలమైన భక్తికి ప్రతీక. చతుర్వేద పండితుడు, అపార



పరాక్రమశాలి అయిన ఆంజనేయునిపై శ్రీ మలయప్పస్వామివారు విహరించడం భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. గురుశిష్యులైన శ్రీరాముడు, హనుమంతుడి దివ్య సంబంధాన్ని ఈ వాహనసేవ స్మరింపజేస్తుంది నేడు సాయంత్రం పుష్పక విమానం, రాత్రి గజవాహనం శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు శ్రీ మలయప్పస్వామివారు పుష్పక విమానంపై, రాత్రి 7 గంటలకు గజవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వాహనసేవల్లో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ నరేష్ కుమార్, శ్రీ శాంతారామ్, శ్రీమతి రంగశ్రీ, శ్రీమతి జానకీ దేవి, శ్రీ సదాశివమ్, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

టీడీపీ మూడో జాబితా విడుదల.. గుంటూరు, ఒంగోలు మేయర్ అభ్యర్థులు వీరే!

-పురపోరుకు టీడీపీ అభ్యర్థుల ఎంపిక

-మరో 12 మంది పేర్లు ఖరారు

-జాబితాలో 10 మంది మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థులు

-ఇప్పటివరకు మూడు జాబితాల్లో కలిపి 70 మంది అభ్యర్థుల ప్రకటన

కదిలించే వార్త 17 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. పురపోరులో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్న ఆ పార్టీ, శనివారం నాడు మూడో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో రెండు కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులను, 10 మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్ అభ్యర్థులను ప్రకటించింది. తాజా జాబితా ప్రకారం, కీలకమైన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, ఒంగోలు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా నల్లమల్లి శ్రీ శిల్పా పేరును టీడీపీ అధిష్ఠానం ఖరారు చేసింది. 10 మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్ అభ్యర్థులు ఈ జాబితాలో 10 మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్ అభ్యర్థులను కూడా పార్టీ ప్రకటించింది. ఆ వివరాలు కింద న్నాయి: చీమకుర్తి: సిద్దా సుధాకర్ కనిగిరి: అచ్చాల తిరుపతమ్మ మండపేట: వేగుళ్ల అజయ్ కుమార్ నూజివీడు: బర్రె ఇళయరాజా పలమనేరు: సి. రాజ్యలక్ష్మి పార్వతీపురం: బెలగాం కరుణ పిడుగురాళ్ల: షేక్ బాబావలి పుంగనూరు: యామా తాజ్ సత్తెనపల్లి: మారెళ్ల రామాంజనేయులు వినుకొండ: చెరుకుంపాలెం షమీమ్ ఖాన్ ఇప్పటివరకు 70 స్థానాలు ఖరారు తాజా జాబితాతో కలిపి టీడీపీ ఇప్పటివరకు మూడు విడతల్లో అభ్యర్థులను ప్రకటించింది. మొత్తం మీద 10 కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులను, 60 మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్ అభ్యర్థులను పార్టీ ఖరారు చేసింది. మిగిలిన స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ప్రకటించేందుకు కసరత్తు ముమ్మరం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం కుప్పకూలిపోయింది..

కత్తులు, కర్రలతో మా వాళ్లను పెంటాడుతున్నారు: జగన్

-రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్

-నామినేషన్ల ప్రక్రియలో టీడీపీ గూండాయిజం చేస్తోందని ఆరోపణ

-పోలీసుల సమక్షంలోనే ఎంపీలపై దాడులు జరిగాయని వెల్లడి

-చంద్రబాబు పాలనలో జంగిల్‌రాజ్ నడుస్తోందని విమర్శ

కదిలించే వార్త 17 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం పూర్తిగా కుప్పకూలిపోయిందని, ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ హింసకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీ కార్యకర్తలకు గూండా లైసెన్స్‌లు ఇచ్చి, వారికి అండగా పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటున్నారని జగన్ ఆరోపించారు. "రాజకీయ హింసావాదిగా తన చరిత్రను మరోసారి చాటుకుంటూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్‌ను నడిపిస్తున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులు కనీసం నామినేషన్లు కూడా వేయలేని దుస్థితి సృష్టించారు" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. వైసీపీ అభ్యర్థులను పోలీసుల సమక్షంలోనే కత్తులు, కర్రలతో వెంటాడుతున్నారని, నామినేషన్



పత్రాలను లాక్కుని చించివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ అభ్యర్థులను పోలీసులు అక్రమంగా ఎత్తుకెళుతున్నారని, ఇదే చంద్రబాబు మార్కు ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఈ దాడుల్లో తమ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు కూడా బాధితులయ్యారని జగన్ తెలిపారు. అభ్యర్థులకు ప్రపోజర్లుగా వెళ్లిన ఎంపీలపై పోలీసుల సమక్షంలోనే దాడులు జరిగాయని, వారి చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు లాక్కుని చించేశారని వివరించారు. "ఎంపీలకే రక్షణ లేని రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటి?" అని నిలదీశారు. కడప, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి, పుంగనూరు, తిరుపతి, దర్శి, గురజాల సహా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇవి చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం ఎంతగా దిగజారిపోయిందో చూపుతున్నాయని అన్నారు. పులివెందులలో పోలీసులు జరిపిన కాల్పులు ప్రజాస్వామ్యంపై పేల్చిన తూటాలని, దీని వెనుక చంద్రబాబు కుట్ర ఉందని జగన్ ఆరోపించారు. నామినేషన్ వేయడానికి వచ్చిన వారిపై పోలీసులు ఎందుకు దాడి చేశారని, ఎందుకు కాల్పులు జరిపారని ప్రశ్నించారు. "నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం ఎన్నికలా? ప్రతిపక్ష అభ్యర్థులను పోలీసులతో ఎత్తుకెళ్లడం ప్రజాస్వామ్యమా? ఎంపీలపైనే దాడులు చేయించడం రాజ్యాంగ పాలనా?" అని చంద్రబాబును ఉద్దేశించి జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ఈ పరిస్థితుల్లో కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "సూపర్ 6, సూపర్ 7ల మోసాలతో ప్రజలకు బాండ్లు ఇచ్చి మరీ మోసం చేసిన ఈ వెన్నుపోటు పార్టీ నుంచి ఇంతకన్నా ఏమి ఆశించగలం!" అని జగన్ తన పోస్టును ముగించారు.

మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు

-సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

-అమరావతి నిర్మాణం, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు

-మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్

-మధ్యప్రదేశ్ సీఎంకు తన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందించిన లోకేశ్

-తన పాదయాత్ర అనుభవాలను మోహన్ యాదవ్‌తో పంచుకున్న నారా లోకేశ్

కదిలించే వార్త 17 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం సహా రాష్ట్రంలో తాము చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చంద్రబాబు, మోహన్ యాదవ్‌కు సమగ్రంగా వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి



సంబంధించిన తన విజన్, ప్రణాళికలను ఆయనతో పంచుకున్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి నివాసానికి విచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాలుపంచుకున్నారు. తాను ఇటీవలే పూర్తిచేసిన 'యువగళం' పాదయాత్ర విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆయన మోహన్ యాదవ్‌కు బహూకరించారు. తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల నుంచి వచ్చిన స్పందనను, రాష్ట్ర సమస్యలపై తాను చేసిన అధ్యయనాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి లోకేశ్ వివరించారు.

ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం... చంద్రబాబు, పవన్‌తో వేర్వేరుగా భేటీ

-సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ

-మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశం

-పులుల సంరక్షణ, అడవి దున్నల తరలింపుపై ఇరువురి మధ్య చర్చ

-త్వరలో మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని తెలిపిన పవన్ కల్యాణ్

-మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ శనివారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన -ఆయన, ఏపీ ముఖ్యమంత్రి -చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో వేర్వేరుగా సమావేశమయ్యారు.

కదిలించే వార్త 17 అక్టోబర్

ముందుగా ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లిన మోహన్ యాదవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం నివాసానికి వచ్చిన ఆయనకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. అనంతరం నేతలు కాసేపు ముచ్చటించారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌తో మోహన్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (చీూ=) వరిధిలో పులుల సంరక్షణ చర్యలను బలోపేతం చేయడంపై మాట్లాడారు. అలాగే, జీవవైవిధ్య వరిరక్షణలో భాగంగా మధ్యప్రదేశ్ నుంచి గౌర్ (అడవి దున్నలు)ను చీూ=కు తరలించే ఒప్పందాన్ని వేగవంతం చేయాలని పవన్ కల్యాణ్ కోరారు. ఈ సందర్భంగా త్వరలోనే తాను మధ్యప్రదేశ్‌లో వర్యటిస్తానని పవన్ తెలిపారు. సమావేశం అనంతరం పవన్ కల్యాణ్.. మోహన్ యాదవ్‌ను ఉప్పాడ పట్టు శాలువాతో సత్కరించి, కొండపల్లి, శ్రీకాళహస్తి కళాకృతులతో పాటు అరకు



కాఫీని బహూకరించారు. ప్రతిగా మోహన్ యాదవ్, శ్రీ ఓంకారేశ్వర స్వామి ప్రతిమను, జ్యోతిర్లింగ క్షేత్ర ప్రసాదాన్ని పవన్‌కు అందజేశారు.

గజవాహనంపై గోవిందుడి దివ్య కటాక్షం





-తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు గజవాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.

తిరుమల కదిలించే వార్త 17 అక్టోబర్

ముందుగా గజరాజులు నడుస్తుండగా, మంగళవాయిద్యాలు, భక్తుల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ప్రబంధ పారాయణాల నడుమ గజవాహనసేవ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు.

-గజవాహన సేవతో కర్మ విముక్తి

రాజ వైభవానికి, గౌరవ మర్యాదలకు ప్రతీకగా నిలిచే గజవాహనంపై స్వామివారి దర్శనం సకల పాపాల నుంచి విముక్తిని ప్రసాదిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. గజవాహనసేవలో టీటీడీ గజరాజులు సైతం పాల్గొని ఉత్సవ





వైభవాన్ని మరింత శోభాయమానం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బి. ఆర్ నాయుడుఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం గూండా ప్రభుత్వంగా వ్యవహరిస్తోంది: రవీంద్రారెడ్డి

-వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం మేయర్ అభ్యర్థి దీప్తి

కడప అక్టోబర్ 17 కదిలించే వార్త

కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన పాలకులే ప్రజలపై, ప్రతిపక్షాలపై అణచివేత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ సర్కిల్‌లో శనివారం వైసీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రాజ్యాంగ పాలనకు బదులుగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు. కడప, పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల ప్రాంతాల్లో అధికారులు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని



అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. పోలీసులు, అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగం, చట్టాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులపై దాడులకు పాల్పడడం వంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. నామినేషన్ కేంద్రాల వద్ద కర్రలు, రాడ్లతో కొందరు గుమిగూడి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈ పరిణామాలపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 144 సెక్షన్‌ను వైసీపీ కార్యకర్తలకే పరిమితం చేస్తూ, కూటమి నాయకులకు స్వేచ్ఛ కల్పిస్తున్నారని రవీంద్రారెడ్డి ఆరోపించారు. మీడియాలో ఘటనలకు సంబంధించిన సమాచారం వెలువడుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారికి చట్టపరంగా సమాధానం చెబుతామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎన్‌బీ అంజద్ బాషా, వైసీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తి, షఫీ, అక్బర్, ఇస్మాయిల్, కే. బాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసనలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రజాస్వామ్యంపై దాడి.. కాంగ్రెస్ అభ్యర్థులపై రాళ్ల దాడిని తీవ్రంగా ఖండించిన విజయ జ్యోతి

-నామినేషన్లు దాఖలు చేసేందుకు ప్రతి అభ్యర్థికి అవకాశం కల్పించాలి -- జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి

కడప, అక్టోబర్ 17: కదిలించే వార్త

కడప నగరంలో కార్పొరేటర్ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అడ్డుకుని, రాళ్లతో దాడి చేసినట్లు వచ్చిన ఘటనను వైఎస్ఆర్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి అభ్యర్థికి ఉన్న హక్కు అని, నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్లే అభ్యర్థులను అడ్డుకోవడం, దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. “మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక బ్రిటిష్ పాలన కాలంలో ఉన్నామా? అన్నది అర్థం కావడం లేదు” అని విజయ జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు.



ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు స్వేచ్ఛగా తమ నామినేషన్లు దాఖలు చేసుకునే పరిస్థితులు కల్పించడం అధికారుల బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.ఆదివారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎలాంటి ఆటంకాలు, భయాందోళనలు లేకుండా తమ నామినేషన్లు సమర్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టి, ప్రతి అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం కల్పించాలని విజయ జ్యోతి కోరారు.

అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తాం:

-దళితులు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతాం:
-ఆర్ పి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి చార్లెస్, జిల్లా అధ్యక్షుడు ఆకాశి సురేష్ బాబు

కడప అక్టోబర్ 17: కదిలించే వార్త

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తామని, దళితులు, బుడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయలసీమ ఇన్ చార్జి చీకటి చార్లెస్, జిల్లా అధ్యక్షుడు ఆకాశి సురేష్ బాబు లు తెలిపారు.గత బుధవారం ఆ పార్టీ దక్షిణ రాష్ట్రాల అధ్యక్షుడు ఎన్ డి అజయ్ ప్రసన్న ఆధ్వ ర్యంలో బెంగళూరు లో ఆ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి చేతులు మీదుగా చీకటి చార్లెస్, సురేష్ బాబు లు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కడప వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గత జులై లో నే తానునియామక పత్రం అందు కున్నానని సురేష్ బాబు తెలిపారు.రాబోయే ఎన్నికలకు సంబంధించి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కేంద్ర మంత్రి రాం దాస్ అత్వాలే ఆదేశాల మేరకు అభ్యర్థులకు అన్ని రకాలుగా పార్టీ అండగా ఉంటుందని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వెంకట స్వామి హామీ ఇచ్చారని తెలిపారు.జాతీయ నేతల ఆదేశాల మేరకు పోటీ చేస్తున్నామని వారు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్స రాలు కావస్తున్న ప్పటికీ దళి తుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని చెప్పా రు, రిజర్వేషన్ ఫలాలు సరైన రీతిలో దళితుల కు అందడం లేదన్నారు.దళితుల పేరు చెప్పి వారి సంక్షేమ ఫలాల ను ఇతరు లు కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప నగరం లో 50 స్థానాలకు పోటీ చేస్తామని చెప్పారు.దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తామ ని చెప్పారు,



బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే తమ ఆర్ పి ఐ అభ్యర్థులను గెలిపించా లని కోరారు.ఆయా డివిజన్లలో పోటీ చేసే అభ్యర్థులు నామినే షన్ల పత్రాలు సిద్ధం చేసుకుంటు న్నారని అన్నారు ఈ సమావే శంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర చైర్మన్ జార్జ్ తదితరులు పాల్గొన్నారు

అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాలి

-చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే కఠినమైన చర్యలు
-జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 17

జిల్లాలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శాంతి పద్ధతుల పరిరక్షణ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. శనివారం పులివెందులలోని అర్బన్ స్టేషన్ నందు ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయ సమావేశంలో రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్ మరియు జిల్లా ఎస్పీ నచకేత్ ఆధ్వర్యంలో ఏర్పాటును సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నదని తెలియజేస్తూ జిల్లావ్యాప్తంగా ఒక కార్పొరేషన్ ఎనిమిది మున్సిపాలిటీలకు నిర్వహిస్తున్న ఎన్నికలకు సంబంధించి 16వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనదని వాటిలో భాగంగానే అనేక చోట్ల నామినేషన్ ప్రక్రియలో సజావుగా సాగుతున్నాయని అయితే నేడు పులివెందులలో నామినేషన్ సందర్భంగా అనేకమంది సభ్యులు గుంపుగా రావడం కారణంగానే పోలీసులు విధించిన నిబంధనలను అభ్యర్థులు పాటించకపోవడమే ప్రధాన కారణమని ఏది ఏమైనాప్పటికీ ఎన్నికల నిబంధనలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి నామినేషన్ కేంద్రంలోకి అనుమతించబడతాయని, నామినేషన్ కేంద్రానికి 500 మీటర్ల లోని తమ వాహనానికి అనుమతిస్తారని, గడచిన రెండు రోజులుగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగుతోందని ఆదివారం మూడు గంటల వరకు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని నామినేషన్ వేయదలచిన వారు ముందుగా

తెలియజేస్తే వారికి సరైన సమయాన్ని కేటాయిస్తారని ఏదిఏమైనాప్పటికీ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు సహకరించాలని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధిని ఆకాంక్షించి టిడిపిలోకి చేరికలు

-వైకాపా నుండి టిడిపిలోకి చిన్నపరెడ్డి చేరిక
-టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీటెక్ రవి



పులివెందుల అక్టోబర్ 17 కదిలించే వార్త

పులివెందుల పట్టణంలోని నగిరి గుట్టకు చెందిన వైకాపా నాయకుడు చిన్నపరెడ్డి శనివారం ఆయన అనుచరులతో కలిసి టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి ఆధ్వర్యంలో వైకాపాల వీధి టిడిపి తీర్థం పుట్టుకున్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందులలో వైకాపా వని అయిపోయిందని, ప్రజలు వైకాపా పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇప్పటికే చాలామంది వైకాపాన్ని వీడి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ శిక్ష పథకాలు ఆకర్షితులై టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. బీటెక్ రవి నాయకత్వంలో పులివెందులలో జరగబోయే స్థానిక ఎన్నికలలో టిడిపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్కుల గారి విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

దసరా బొమ్మల కొలువు 60 సంవత్సరాలుగా తిరుపతి వాస్తవ్యులు కీర్తి శేషులు రెడ్డప్ప తిప్పారెడ్డి నివాసంలో





తిరుపతి రూరల్ కదిలించే వార్త 17 అక్టోబర్

తిరుపతిలో వారి కుటుంబ సభ్యులు , మునస్వామి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనలక్ష్మి, రిటైర్డ్ టీటీడీ ఏఈఓ కోమలమ్మ, శిరీష, సుశీలమ్మ, తదితరులు గత 60 సంవత్సరాలుగా భాగవతంలోని ఘట్టాలు తెలియవరుస్తూ బొమ్మల కొలువు స్థానిక బండ్ల వీధిలోని వారి నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు దసరా సంబరాలు లలో. ముఖ్యంగా ఏర్పాటు చేసే బొమ్మల కొలువు...అనేది ఒక సమాచార దృశ్య వేదిక. ఇది గతం లో అంటే...నాటికలు, సినిమాలకు పూర్వం ఇదే ప్రముఖ పాత్ర పోషించినది. రకరకాల అంశం లపై... వివిధ బొమ్మల తో... రూపక ఘట్టం లను చూపించే ఆలోచింప జేసే ప్రక్రియే.... బొమ్మలకొలువు ముఖ్య ఉద్దేశం... ఇది ఒక దృశ్య బొమ్మల ప్రదర్శన..ఇలాంటివి... నేడు కనుమరుగనవి.. సెల్ ఫోన్ మోజులో పడిన యువత కు బండ్ల వీధి తిప్పరెడ్డి వంశకులు. ఇంకా 60 సంవత్సరాల నుండి. కొంసాగించున్నారు... ఇది ఆదర్శం.. అభినందనీయం ఈ సందర్భంగా బొమ్మల కొలువును వీక్షించి ప్రతి ఒక్కరూ ఈ బొమ్మల కొలువు దసరా వరకు ఉంటుంది చిన్న పెద్ద అందరూ వచ్చి ఈ బొమ్మల కొలువును వీక్షించవలసినదిగా తెలియజేస్తూ నిర్వాహకులను అభినందించిన రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ సభ్యులు వాసుదేవ రెడ్డి, నటరాజిరెడ్డి, విద్వాన్ కస్పా వద్మనాభం, మురళి, చిత్రవు హనుమంతరావు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, తదితరులు

రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్‌ల పంపిణీ

-ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సొసైటీ ప్రెసిడెంట్ సునీల్ కుమార్



కడప అక్టోబర్ 17 కదిలించే వార్త



కడప నగరంలోని రిమ్స్ జనరల్ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లకు ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎదురూరు బాబు నేతృత్వంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో స్నేహితులంతా కలిసి ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి, తమ సంపాదనలో కొంత మొత్తాన్ని సమకూర్చుకుంటూ అనాథాశ్రమాల్లో అన్నదానం, పేదలకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేదల సేవే దేవుని సేవ అనే ఆశయంతో తమ సేవా కార్యక్రమాల్లో ఆసక్తి ఉన్నవారు భాగస్వాములు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కనకరాజు, కర్నేలు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునేవారు 9618535057, 8309508345 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

కడప కూటమి మేయర్ అభ్యర్థిగా డాక్టర్ మట్లి సువర్ణ

-అభివృద్ధికి పట్టం కట్టండి: ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప అక్టోబర్,17 కదిలించే వార్త

కడప నగరపాలక సంస్థ కూటమి మేయర్ అభ్యర్థిగా డాక్టర్ మట్లి సువర్ణను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ప్రకటించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆమె అభ్యర్థిత్వాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ మట్లి సువర్ణ విద్యావంతురాలని, ఆమె భర్త డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. కడప నగర సమగ్ర అభివృద్ధి కోసం ఆమెను మేయర్‌గా గెలిపించాలని కోరారు. గత 20 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. నగరంలోని 66 డివిజన్లలో కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710